# కల్యాణం.. కమనీయం

- వైభవంగా వేంకటేశ్వరస్వామి, గోవిందరాజు స్వామివార్ల కల్యాణోత్సవం

చందుర్తి: సనుగులలో గోవిందరాజుస్వామివారిని దర్శించుకుంటున్న మాజీ ఎంపీ వినోద్ కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, ఫిబ్రవరి 24: బావుసాయి పేటలో శ్రీ భూనీళ సమేత వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారిని పట్టువస్త్రాలతో అలంకరించి, ముస్తాబు చేసిన కల్యాణ వేదికపై కల్యాణ తంతు జరిపించారు. ఈ వేడుకకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కల్యాణోత్సవాన్ని వీక్షించారు. కట్నకానుకలతోపాటు ఒడి బియ్యం సమర్పించారు. కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య, మాజీ జడ్పీటీసీ శ్రీకుమార్, నాయకులు లోక బాపురెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, గోపు పరశురాములు, బైరగోని రాజేశం, శివతేజరావు, తదితరులు ఉన్నారు.

చందుర్తి, ఫిబ్రవరి 24: సనుగులలోని శ్రీ గోవిందరాజుస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేడుకల్లో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడ ఆలయ శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి గోవిందరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకుడు లోక బాపురెడ్డి, జడ్పీటీసీలు నాగం కుమార్, నాగం భూమయ్య, ఎంపీటీసీలు వేణు, రమేశ్‌రావు, మాజీ సర్పంచ్ కరుణాకర్, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: ఓబులాపూర్‌లో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ-చక్రపాణి దంపతులు

కోనరావుపేట: అమ్మవార్లను వనంలోకి తీసుకెళ్తున్న ఆలయ కమిటీ సభ్యులు

# వన దేవతలకు వీడ్కోలు

- ముగిసిన సమ్మక్క-సారలమ్మ జాతర

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో వనప్రవేశం చేస్తున్న అమ్మవార్లు

సిరిసిల్ల రూరల్/కోనరావుపేట/ ఇల్లంతకుంట/వీర్నపల్లి, ఫిబ్రవరి 24: సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవం జిల్లాలో ముగిసింది. చివరిరోజు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వనదేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకొని వీడ్కోలు పలికారు. నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా సాగగా, శనివారం సాయంత్రం అమ్మవార్ల వన ప్రవేశం చేశారు. ఈ క్రమంలో తంగళ్లపల్లి మండలం ఒబులాపూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ-చక్రపాణి దంపతులు, కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా మండెపల్లిలోని ప్రభుత్వ వయోవృద్ధాశ్రమంలోని వృద్ధులను గ్రామంలోని వనదేవతల జాతరకు తీసుకెళ్లినట్లు కోఆర్డినేటర్ మమత తెలిపారు. ఇక్కడ జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ వంగ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ స్వప్న, కొత్త సంతోష్‌గౌడ్, రవి ఉన్నారు.

- కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు జరిగిన సమక్క సారక్క జాతర ముగిసింది. వన దేవతలు భక్తుల పూజలు అందుకోగా శుక్రవారం వనంలోకి వెళ్లిపోయారు. ఈ మేరకు జాతర విజయవంతంగా ముగిసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.
- ఇల్లంతకుంట మండల కేంద్రంతోపాటు వంతడ్పులలో నాలుగు రోజులుగా జరిగిన సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. అమ్మవార్లు వన ప్రవేశం చేయడంతో వేడుకలు పూర్తయినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.
- వీర్నపల్లి మండలం బాబాయిచెరువుతండా, శాంతినగర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర అమ్మవార్ల వనప్రవేశంతో ముగిసింది. వేడుకల్లో భాగంగా అమ్మవార్లకు ఒడిబియ్యం, బంగారం, కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజన పూజారులు వన దేవతలను గద్దె నుంచి వనంలోకి తరలించడంతో వేడుకలు ముగిశాయి.

## దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడ, ఫిబ్రవరి 24: పట్టణంలోని శ్యామకుంట కూరగాయల మార్కెట్‌లో వర్తక స్టాల్స్ కేటాయింపు కోసం వ్యాపారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ అన్వేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూరగాయలు, పూలు, పండ్లు విక్రయించేవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకొనే వారికి వీధి వ్యాపార లైసెన్స్, గుర్తింపుకార్డు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ నెల 26 నుంచి మార్చి 3వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన చెప్పారు.

## 5కే రన్‌ను విజయవంతం చేద్దాం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ భీమ్‌శర్మ, పోలీస్ అధికారులు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 24: మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక అవగహన కార్యక్రమాల్లో భాగంగా మార్చి 3న నిర్వహించే 5కే రన్‌ను విజయవంతం చేయాలని డీఎస్పీ భీమ్‌శర్మ పిలుపునిచ్చారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో మార్చి 3న జిల్లా కేంద్రంలో జరిగే 5కే రన్ కరపత్రాలను ఆవిష్కరించారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్ములనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 5కే రన్‌లో జిల్లాలోని యువతి, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో (https//froms.gle/d7RmMcdcsN94eHfu6) నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతిభ చూపిన 13మంది విజేతలకు సైకిల్ బహుమతి అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇక్కడ సీఐలు రఘుపతి, సదన్‌కుమార్, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పీహెచ్‌సీల్లో హెల్త్ మేళాలు నిర్వహించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 24: జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్ మేళాలు నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి రజిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఎంహెచ్‌పీలకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో రోజువారి అవుట్ పేషెంట్ డేటా నమోదు చేయాలన్నారు. అలాగే పీహెచ్‌సీ ప్రొఫైల్ డేటాలు వంద శాతం నమోదు చేయాలని, ప్రతి శనివారం హెల్త్ మేళాలు నిర్వహించి, సంబంధించిన ఫొటోలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా శ్రీరాములు, వైద్యులు నయీమా, రాజ్‌కుమార్, బాలయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

కోనరావుపేట, ఫిబ్రవరి 24: మామిడిపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామివారి కల్యాణమహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం వివిధ రకాల పూలతో ముస్తాబు చేసిన కల్యాణ వేదికలో స్వామివారిని ఉంచి కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి కల్యాణం తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## రాజన్న సన్నిధిలో ప్రముఖులు

రాజన్న ఆలయంలో ప్రదక్షిణ చేస్తున్న పీఠాధిపతి శ్రీధర్‌స్వామి

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 24: వేములవాడ రాజన్నను శనివారం ముక్కామల పీఠాధిపతి శ్రీధర్‌స్వామి దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అద్దాల మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదం అందించారు. అలాగే స్వామివారిని రాష్ట్ర దివ్యాంగుల హక్కుల చట్టం కమిషనర్ బొడ్డ శైలజ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. పర్యవేక్షకులు తిరుపతిరావు వారికి ప్రసాదం అందించారు. ఇక్కడ ఆర్యవైశ్య సత్ర సంఘం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాస్, నగుబోత్ రవీందర్, ద్యైత కుమార్, జనార్దన్, రమేశ్, అశోక్, పర్యవేక్షకుడు శ్రీరాములు ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న రసమయి



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 24: మండల కేంద్రానికి చెందిన తూంకుంట దుర్గారెడ్డి కూతురు భవానీ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య ఉన్నారు.

## ఘనంగా సంతు రవిదాస్ మహారాజ్ జయంతి

వేములవాడ, ఫిబ్రవరి 24: పట్టణ మోచీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ సంతు రవిదాస్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పట్టణ మోచీ సంఘం అధ్యక్షుడు కొండెపు ముత్యం, ఉపాధ్యక్షుడు ఓటారికారి బాలయ్య, గౌరవాధ్యక్షుడు కావల్ల భిక్షపతి, కార్యదర్శి లక్ష్మీరాజం, రమేశ్, శ్రీనివాస్, సత్యం, గోపి, బాలరాజు, బాలయ్య, చిన్న సాయిలు, ముకేశ్, దేవయ్య, భూమయ్య, తదితరులు ఉన్నారు.

## హైలెవల్ వంతెన పూర్తి చేయాలి

గంభీరావుపేట, ఫిబ్రవరి 24: గంభీరావుపేట-లింగన్నపేట గ్రామాల మధ్య రూ.10.60కోట్లతో చేపడుతున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రాష్ట్ర నాయకుడు కొండూరి గాంధీ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన మంత్రిని హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అలాగే మండలంలో 9వ ప్యాకేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రికి విన్నవించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 24: మున్సిపల్ పరిధిలోని పెద్దూరి శివారులో గల తుర్కాశీపల్లెలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. వ్యవసాయ భూమిలో ఉన్న వృద్ధుడి మృతదేహన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని బయటికి తీశారు. చనిపోయిన వృద్ధుడు సుమారు 65-70 మధ్య ఉంటాడని, వివరాలు తెలిసిన వారు సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ రఘుపతి తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE
★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

FLAT FOR SALE
★ ప్రజ్ఞాపూర్ కరీంనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449.
NT-536

ప్లాట్లు కొనబడును
★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

పాస్‌పోర్ట్ పోయినది
★ బుక్య సతీష్ S/o. కిషన్ ఇంటి నెం. 6-57, గ్రా|| అడ్డబోరుతండా, రుద్రంగి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా నాయొక్క పాస్‌పోర్ట్ నెం. Y6573591 గలది. అడ్డబోరుతండా నుండి వీర్నపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర|| సెల్: 7893297439.
NTK-317478

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

CHANGE OF NAME
★ I, PADIGELA SOUJANYA, W/o. Padigela Shankar Reddy, R/o. 2-84/2, Gullapeta, Jagityal, TS. Changed after Divorced My Name as KONGARI SOUJANYA, D/o. Konagari Mohan Reddy.
NT-311953

★ I, MANDA DHANA LAXMI, R/o. 7-73/3, Allipur, Raikal, Jagityal, TS. Changed My Name as MANDA PADMA, W/o. Manda Laxma Reddy.
NT-311953

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కలశాలతో శోభాయాత్రగా వెళ్తున్న ఆర్యవైశ్య సంఘం మహిళలు

## కలశాలతో శోభాయాత్ర

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 24: పట్టణంలోని ఆర్యవైశ్య నిత్యాన్నదానసత్ర సంఘంలో శనివారం ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో ముక్కామల క్షేత్ర పీఠాధిపతి శ్రీధర్‌స్వామి ఆశీర్వాదంతో వాసవీమాత అభిషేకం కోసం 216 కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం కలశాలలను ఆలయంలో ఉంచారు. సోమవారం మహా కుంభాభిషేక సమయంలో ఈ కలశాలతో అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆదివారం ఉదయం 49మంది ఆర్యవైశ్య దంపతులకు షష్టిపూర్తి, మంగళస్నానాలు, అనంతరం తులాభార కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సోమవారం ముక్కామల పీఠాధిపతి ఆధ్వర్యంలో నిర్వహించే మహాకుంభాభిషేకం కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు సూచించారు.

# క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



గాలిపెల్లిలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 24: యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు సూచించారు. ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించగా, శనివారం ఆయన హాజరై క్రీడా పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. క్రీడలతో శారీరక ధారుడ్యంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సింగిరెడ్డి శ్యామలాదేవి, మాజీ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, హెచ్ఎం పావని, ఈతరం యువజన సంఘం అధ్యక్షుడు నరేశ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్‌కు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్, ఫిబ్రవరి 24: జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, 2, ఇతర ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భోజనం, వసతి, ఉత్తమ ఫ్యా కల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, వారాంతపు పరీక్షలతో ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుందని తెలిపారు. స్టడీ సర్కిల్‌లో ప్రవేశాల కోసం ఈ నెల 23 నుంచి ప్రొఫెషనల్ డిగ్రీ విద్యార్థులు దరఖాస్తు వెబ్‌సైట్‌లో (http://ts studycircle.co.in) చేసుకోవచ్చని తెలిపారు. పోటీ పరీక్ష మార్చి 10 జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామని, మెరిట్ సాధించిన వంద మందిని శిక్షణ కోసం ఎంపిక చేస్తామన్నారు. మార్చి 18న శిక్షణ ప్రారంభం అవుతుందని, ఇతర వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## యాజమాన్య పద్ధతులు పాటించాలి

కోనరావుపేట, ఫిబ్రవరి 24: పక్షులు, అడవిపందులు, ఎలుకల బారినుంచి వరి పంటలను కాపాడుకునేందుకు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని సకశేరుక చీడల యాజమాన్య సంస్థ, హైదరాబాద్ అధిపతి డాక్టర్ రవీందర్‌రెడ్డి సూచించారు. అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య సంస్థ సహకారంతో శనివారం మామిడిపల్లిలో జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో వరిలో ఎలుకల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇక్కడ డాక్టర్ అరుణశ్రీ, ఏడీ భాస్కర్, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ మదన్‌మోహన్‌రెడ్డి, ఆదర్శ రైతు సొసైటీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, రావేప్ విద్యార్థినులు, డైరెక్టర్లు ఉన్నారు.

# వైభవంగా వేంకటేశ్వరస్వామి జాతర

స్వామివారిని దర్శించుకుంటున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు

రుద్రంగి, ఫిబ్రవరి 24: మండల కేంద్రంలోని గండి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించగా, అర్చకులు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేసి, హోమం జరిపించారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడ నాయకులు కంటెరెడ్డి, తర్రె ప్రభలత, న్యాలకొండ రాఘవరెడ్డి, గంగం మహేశ్, తర్రె మనోహర్, కొమురె శంకర్, దయ్యాల కమలాకర్, దుబ్బ రవి, కాదాసు లక్ష్మణ్, చంద్రయ్య, మోహన్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, మాడిశెట్టి అభిలాష్, నారాయణ, తిరుపతి, పల్లి గంగాధర్ ఉన్నారు.

## నాడు కొడుకు.. నేడు తండ్రి

- బావిలో పడి మృతి • గర్జనపల్లిలో విషాదం

పెద్దరాములు(ఫైల్)

వీర్నపల్లి, ఫిబ్రవరి24: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన న్యాత పెద్దరాములు(65) శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. సాయంత్రం గ్రామ శివారులోని పాత చెరువుకుంట సమీపంలోని ఓ బావి వద్ద మేకల కాపరికి చెప్పులు కనిపించాయి. అనుమానంతో బావిలోకి చూడగా పెద్దరాములు కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు, పోలీసులు అక్కడికి చేరుకొని బావిలోంచి రాములును బయటకు తీయగా, అప్పటికే మృతి చెందాడు. బావి గట్టున విద్యుత్ మోటర్ వైర్లు తెలి ఉండడంతో కరెంట్ షాక్ వచ్చి బావిలో పడి మృతిచెందాడా? లేక ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందాడో? తెలియడం లేదు. పెద్ద రాములు కుమారుడు కిశోర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. కాగా, పెద్దరాములు పెద్ద కుమారుడు న్యాత దేవరాజు సైతం ఆరేండ్ల క్రితం వ్యవసాయ బావిలో పడి మృతిచెందాడు.

## ప్రమాదవశాత్తు యువకుడి మృతి

కోనరావుపేట, ఫిబ్రవరి 24: ప్రమాదవశాత్తు యువకుడు మృతిచెందిన ఘటన సుద్దాలలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన సుమిత్ చౌదరి (20) సుద్దాల శివారులోని ఓ మిల్లులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పని పూర్తయిన తర్వాత మిల్లులోని ఖాళీ స్థలంలో నిద్రించాడు. శనివారం ఉదయాన్నే మరో వ్యక్తి అక్కడే ఉన్న ట్రాక్టర్ డోజర్‌ను నడిపాడు. అయితే అక్కడే పడుకొని ఉన్న సుమిత్‌చౌదరని గమనించక, అతడి పైనుంచి ట్రాక్టర్‌ను తీసుకువెళ్లగా తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన దవాఖానకు తీసుకెళ్లగా, మార్గంమధ్యలోనే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

చందుర్తి, ఫిబ్రవరి 24: చందుర్తి ఎంపీడీవోగా శశికళ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన పీ రవీందర్ జగిత్యాల జిల్లాకు బదిలీ కాగా, కోనరావుపేటలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న శశికళ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ క్రమంలో శనివారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించగా, అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కోనరావుపేట, ఫిబ్రవరి 24: రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లవన్ ఎంపికైనట్లు పీఈటీ అజయ్‌కుమార్ తెలిపారు. అండర్-14 విభాగంలో ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఈ నెల 26 నుంచి 29వరకు మహబూబునగర్ జిల్లాలోని జడ్చర్లలో నిర్వహించే పోటీల్లో లవన్ పాల్గొంటాడని పీఈటీ తెలిపారు. కాగా, లవన్‌ను హెచ్ఎం వినోద్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూం రెడ్డి, అనుపాటి బాపురెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## సోలార్ పలకల ఏర్పాటుకు తీర్మానం

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 24: రుద్రవరం ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని ప్రతి ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుకు తీర్మానం చేసినట్లు చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి ఇంటి పై సోలార్ పలకలు ఏర్పాటుతో విద్యుత్ ఇంటి అవసరాలకు పోగా, మిగిలినది విక్రయించే అవకాశం ఉందని తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 24: పలు గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావుతో కలిసి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి శనివారం భూమిపూజ చేశారు. అక్కపల్లి, బుగ్గరాజేశ్వరతండా, దేవునిగుట్ట తండాలో ఈజీఎస్ నిధులు రూ.1.65కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## నా కొడుకుకు పింఛన్ ఇప్పించండి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 24: దివ్యాంగుడైన తన కొడుకు భూక్యా మనోజ్(11) కు పింఛన్ ఇప్పించాలని బాలుడి తండ్రి శ్రీనివాస్ అధికారులు, నాయకులను వేడుకున్నాడు. శనివారం దేవునిగుట్ట తండా గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు హాజరయ్యారు. వెంటనే శ్రీనివాస్ వారి వద్దకు వెళ్లాడు. గతంలో తన కొడుకు మనోజ్‌కు మూడు చక్రాల వాహనం ఇప్పించారని, పింఛన్ కూడా మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి పింఛన్ ఇప్పిస్తానని లక్ష్మణ్‌రావు హామీ ఇచ్చారు. ఇక్కడ తిమ్మాపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 24: తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల శివారులోని బాబుజగ్జీవన్‌రాం వ్యవసాయ కళాశాలలో పుట్టగొడుగుల యూనిట్‌ను చందుర్తి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు శనివారం సందర్శించారు. పుట్టగొడుగుల పెంపకం, ప్రాముఖ్యత, ఉపయోగాలను ప్రొఫెసర్ రాజేందర్ వివరించారు. పుట్టగొడుగుల సాగు చేయడానికి ఆసక్తి ఉన్న వారు వ్యవసాయ కళాశాలను సంప్రదించాలని కోరారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 24: మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు తమకు వెంటనే ఇవ్వాలని ఆదివారం లబ్ధిదారులు సిద్దిపేట రోడ్డుపై ధర్నా చేశారు. గత ప్రభుత్వం ఎంపిక చేసిన 40మందికి ఇప్పటివరకు ఇండ్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఇండ్లు అందించాలన్నారు.

## పరీక్షా సామగ్రి అందజేత

కోనరావుపేట, ఫిబ్రవరి 24: నిమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కరీంనగర్ తేజ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని అందించగా, హెచ్ఎం ప్రవీణ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇక్కడ గొర్రె మధుకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.